## మూడు క్రిమినల్ చట్టాల రద్దుకు... పిడికిలి బిగిద్దాం..

4 లో




కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 29, జూలై 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం





- తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి

పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. తొలుత మిగతా 2లో..

## శేషు కుమార్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ప్రదానం చేసిన మంత్రి పొంగులేటి

- ఆయనతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న శీనన్న

5 లో



## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయండి

- ఖమ్మం కలెక్టర్ ముజామిల్ ఖాన్‌కు మంత్రి తుమ్మల ఆదేశాలు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జర్నలిస్ట్ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి సత్వరమే ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ మిగతా 2లో..

## నల్లపోచమ్మ తల్లికి ఎంపీ వద్దిరాజు పూజలు

4 లో



## రాయల చంద్రశేఖర్ పోరాట జీవితం ఆదర్శం

- సంస్మరణ సభలో వక్తలు

5 లో



# పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి..)

పాలేరులో సైడ్ డ్రైయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం తురకగూడెం నుంచి కిష్టాపురం వరకు, తురకగూడెం నుంచి చింతల తండా వరకు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. పల్లెల్లో మురుగునీటి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు. ఇందుకోసం సీసీ, బీటీ రోడ్ల వెంట, వీధుల్లో పూర్తిస్థాయిలో డ్రైనేజీలు నిర్మిస్తామని అన్నారు. పారిశుధ్య సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని, తమది మాటల ప్రభుత్వం కాదని చేతల్లో చేసి చూపుతున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను వర్తింప చేస్తామని ప్రకటించారు.

**37 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**

వివిధ అనారోగ్య సమస్యలతో ప్రైవేటు హాస్పిటళ్ళలో చికిత్స చేయించుకున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు 37 మందికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు లోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. తద్వారా మొత్తం రూ.8,16,500 లబ్ధి చేకూరింది. ఈ కార్యక్రమాల్లో కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, మంగీలాల్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, జొన్నలగడ్డ రవి, రామ సహాయం మాధవి రెడ్డి, హఫీజుద్దీన్, మంకెన వాసు, బజ్జూరి వెంకటరెడ్డి, భీష్మా చారి, యడవల్లి రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శీలం వీరభద్రం, పుల్లారెడ్డి, రామిరెడ్డి, పెంద్ర అంజయ్య, జీవన్ రెడ్డి, రమేష్ రెడ్డి , మామిడి వెంకన్న, వేణు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయండి

(మొదటిపేజీ తరువాయి..)

చేశారు. అర్హులైన జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఖమ్మం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్, నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో ఆదివారం క్యాంప్ కార్యాలయంలో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముస్లిం మత పెద్దలతో చర్చించి ఖమ్మం నగరంలో అవసరమున్న చోట ఖబరస్థాన్, షాదిఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోనీ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం ఉండేలా చూడాలన్నారు. శిథిలావస్థలో ఉన్న సోషల్ వెల్ఫేర్ , మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ తో పాటు ఇతర ప్రభుత్వ స్కూల్స్ ఏవైనా ఉంటే తక్షణమే ఖాళీ చేసి వాటిని కూలగొట్టి నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అవసరమున్న చోట తాత్కాలిక భవనాల్లో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలనీ మంత్రి తుమ్మల సూచించారు. ఖమ్మం కార్పొరేషన్ లో శానిటేషన్ విషయం లో అపరిశుభ్రత ఉందని, అసౌకర్యంగా ఉందని ప్రజల నుంచి పిర్యాదులు ఉన్నాయని, మున్సిపల్ కమిషనర్ సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఖమ్మం నగరంలో వరద నీరు ఎక్కడ నిలవకుండా డ్రైనేజ్ వ్యవస్థ పటిష్టంగా ఉండేలా మెరుగు పరచాలని సూచించారు. సారథి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి సత్వరమే ప్రజలకు అందుబాటు లోకి తేవాలన్నారు. గోళ్ళపాడు ఛానల్ ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రైవేట్ స్థలాల్లో పరిశుభ్రత ఉండేలా యజమానులకు తగిన ఆదేశాలు జారీ చేసి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పౌర సమాజానికి పెను విపత్తుగా మారిన గంజాయి డ్రగ్స్ మహమ్మారి ఖమ్మం లో కనపడకుండా చేయాలన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ ప్రజలకు ఆహ్లాదం పంచేలా మౌలిక వసతుల కల్పన చేయాలనీ, మెయిన్ రోడ్ నుంచి పార్క్ వరకు రహదారి మంజూరు అయిన నిర్మాణం సత్వరమే చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశాలు ఇచ్చారు. అర్బన్ పార్క్ లో ఆహ్లాదం కోసం ఏయే శాఖలు నిర్మాణం చేపట్టాలో శాఖల వారీగా నివేదిక తయారు చేయాలని, వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను మణిహారంలా తీర్చిదిద్దాలనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# లంకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తుల పంపిణీ





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మదిర పట్టణంలో స్థానిక అజాద్ రోడ్ లో ప్రముఖ సామాజిక సేవకులు (మధిర ఆశ మిత్ర ) ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య బృందం నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ ఉచిత పాత బట్టలు కేంద్రం ద్వారా వలస కూలీలకు అనారోగ్యం బారిన పడిన పేద రోగులకు ఓల్డ్ బ్యాంకు పథకం ద్వారా లంకా కొండయ్య పాత దుస్తులను సేకరించి వీరికి అందజేస్తారు. ఈ దుస్తులను వివిధ దాతలు దయార్ద హృదయంతో వాటిని సేకరించి కడుపేద కుటుంబాలకు లంకా కొండయ్యవారికీ అందజేస్తున్నారు. ఇందులో భాగంగా మధిర స్టేషన్ రోడ్లో అద్దె ఇంటిలో నివాసము ఉంటున్న దీర్ఘకాలిక అనారోగ్యం నుండి కోలుకుంటున్న పేద ముస్లిం కుటుంబా నికి కొండయ్య చొరవతో ఒక సంవత్సరానికి సరిపడ దుస్తులు వారికి ఆదివారం ఉదయం కొండయ్య గృహప్రాంగణంలో అందజేసినారు. ఈ దుస్తులను ఎక్కువ మొత్తంలో ప్రముఖ ఆర్య వైశ్య మిత్రులు లక్ష్మీ టవర్స్ నివాసి చేడే కృష్ణ దంపతులు ఆ కుటుంబంనకు అందజేసినారు. అదే విధంగా పలువురు మధిర పట్టణ దాతలు ప్రముఖ కమ్మజన సంఘం సభ్యులు రైతు బిడ్డ లింగంపల్లి వెంకాయమ్మ, మైలవరపు బాబు, విద్యాశాఖ విశ్రాంత యూడీసీ శర్మారావు దంపతులు, రాయపట్నం ప్రముఖ పురోహితులు రాయప్రోలు కృష్ణ ప్రసాద్, ప్రముఖ న్యూస్ పత్రిక ఈనాడు రూరల్ జర్నలిస్ట్ నీరుకొండ మురళి తదితరులతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయులు, రైతు సోదరులు, ఆర్య వైశ్య మిత్రులు ఏందరో ఈ బ్యాంక్ కు వితరణ చేయగా అనేక మంది పేద వారికి వీటిని అందిస్తున్నారు. కొండయ్య బృందం ఈ సందర్భంగా సమాజహిత కార్యక్రమంనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కొండయ్య తాను నిర్వహిస్తున్న లంకా సేవా ఫౌండేషన్ ద్వారా కృతజ్ఞత అభినందనలు తెలియ జేస్తున్నారు.

## మత్స్య శాఖ సభ్యులకు ఐ.డి కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలంలోని పుల్లూరు గ్రామపంచాయతీ గిరిజన మత్స్యశాఖ సొసైటీ సంఘం నూతన సభ్యులకు ఆదివారం సభ్యత్వ కార్డులు ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సొసైటీ సభ్యులకు కార్డులను పంపిణీ చేశారు, అనంతరం పుల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన గుండ్లపల్లి ఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక కింటా బియ్యం ఎల్లయ్య దశదిన కర్మలకు అందజేశారు, ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు కీసర మోహన్ రెడ్డి భాను సురేష్ బానోతు రవి కాంట్రాక్టర్ మత్స్య శాఖ అధ్యక్షులు కిషన్ లింగాల నాగేష్ నెల్లూరు శ్రీను జాటోత్ రమేష్ జగదీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలంలోని చిన్న బంజర గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి మృతి చెందాడు పోలీసుల కథనం ప్రకారం మండలంలోని చిన్న బంజర గ్రామానికి చెందిన బానోత్ హనుమంతు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి తన అన్న భానోత్ శ్రీనివాస్ శేరిపురం మర్రిగూ డెం చెవిటితండకు చెందిన ధరావత్ సుమతిని పెళ్లి చేసుకోగా వారికి ఒక ఆడపిల్ల సంతానం కలిగిందని తన అన్న బ్రతుకుతెరువు కోసం కుటుంబంతో శేరిపురం మర్రిగూడెం చెవిటి తండాలో నివాసం ఉంటూ సుతారి పని మరియు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారని తేదీ 25 :07: 2024 న అన్న వదినలకు మోటార్ సైకిల్ ఫైనాన్స్ డబ్బులు కట్టే విషయంలో చిన్నపాటి గొడవ జరిగిందని దానితో తన అన్న శ్రీనివాస్ క్షణికావేశంలో కూలికి పోతున్నానని ఇంట్లో చెప్పి అప్పసముద్రం చెరువు కట్టపై వెళ్లి గడ్డి మందు తాగి పడి ఉండగా అటుగా పోతున్నవారు గమనించి తమకు సమాచారం అందించిన వెంటనే బంధువులతో కలిసి వెళ్లి తన అన్నని గార్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లామని చికిత్స చేయించి ఇంకా మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ ఆస్పత్రి తీసుకుని వెళ్లి చికిత్స అందిస్తుండగా శనివారం రోజు రాత్రి 9:00 సమయంలో చికిత్స పొందుతూ మరణించారని బానోత్ హనుమంత్ ఇచ్చిన దరఖాస్తు మేరకు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ తెలిపారు...

# పాలేరు నియోజకవర్గ నిరుద్యోగులకు పొంగులేటి శీనన్న కానుక

- గ్రూప్ 2,3, ఎస్.ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ
- రైట్ ఛాయిస్ అకాడమీ కిరణ్ ఆధ్వర్యంలో కోచింగ్ క్యాంప్

**కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి:** పాలేరు నియోజకవర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న గ్రామీణ నిరుద్యోగులకు తెలంగాణ రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు. రాష్ట్రంలో పోటీపరీక్షలకు అత్యున్నత శిక్షణా సంస్థ రైట్ ఛాయిస్ అకాడమీ సహకారంతో త్వరలో జరగనున్న గ్రూప్2,3 పరీక్షలతో పాటు రాబోయే పోలీస్ ఉద్యోగాలకు సంబంధించి పొంగులేటి శీనన్న నిరుద్యోగ కానుక పేరిట ఉచిత కోచింగ్ క్యాంప్‌ను ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను



కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మంత్రి విడుదల చేశారు.పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగులంతా.. ఈ శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకొని తమ కలల ఉద్యోగాన్ని సాధించేందుకు కృషి చేయాలని పొంగులేటి ఆకాంక్షించారు. గతంలో కూడా తాను ఎంపీగా ఉన్న సమయంలో రైట్ ఛాయిస్ అకాడమీ కిరణ్ సహకారంతో ఏర్పాటు చేసిన కోచింగ్ క్యాంప్ లో వందలాదిమంది ఉద్యోగాలు సాధించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి ఫ్యాకల్టీల సహకారంతో పోటీ పరీక్షల శిక్షణతో పాటు, మాక్ టెస్టులు, ఉచిత స్టడీ మెటీరియల్ ను ఈ శిక్షణా శిబిరంలో అందించనున్నట్లు తెలిపారు. పాలేరు నియోజవకర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న వారంతా.. ఆగస్ట్ 9లోపు అభ్యర్థి పేరు, గ్రామం, మండలం వివరాలను 8985096699 ఫోన్ నెంబర్ కు వాట్సప్ లో పంపాలని మెండెం కిరణ్ కోరారు. వేలకు వేలు ఫీజులు కట్టి కోచింగ్ తీసుకోలేని గ్రామీణ విద్యార్థుల కోసం మంత్రి పొంగులేటి ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోనే.. నిరుద్యోగుల కోసం ఉచిత కోచింగ్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్న మొదటి ప్రజాప్రతినిధి పొంగులేటి శీనన్న కావడం విశేషం.

## నేడు వైరా నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

- స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి పలు కార్యక్రమాలు హాజరు



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైరా నియోజకవర్గంలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చా తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి మధ్యాహ్నం మూడు గంటలకు వైరా పరుచూరి గార్డెన్స్ లోని ధార్న శేఖర్ తమ్ముడు కుమార్తె ఓణీల వేడుకలో, మూడున్నర గంటలకు వైరా రెబ్బవరంలో భాస్కర్ నాయుడు తండ్రి చనిపోగా వారి కుటుంబాన్ని, సాయంత్రం నాలుగు గంటలకు వైరా వల్లాపురంలో వేల్పుల రామారావు కి ఆపరేషన్ జరిగినందున అతన్ని పరామర్శిస్తారని తెలిపారు. కావున స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## మధిరలో వివిధ కార్యక్రమలలో పాల్గొన్న బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి



**మదిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర బీజేపీ పార్టీ కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోదీ 112వ ఎపిసోడ్ లైవ్, మాన్‌కి బాత్, (మనసులో మాట) కార్యక్రమన్ని బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలపై ప్రతి కార్యకర్త, నాయకులు గ్రామాలలో సిద్ధం కావాలని సూచించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన బీజేవైఎం జిల్లా కార్యదర్శి కాసిన నాగభూషణం కుటుంబ సభ్యులను బిజెపి నాయకులతో కలిసి పరామర్శించారు. మధిర మున్సిపాలిటీ 22 వార్డ్ కౌన్సిలర్ కట్టా గాంధీ అస్వస్థకు గురై విశ్రాంతి పొందు తున్న వారిని, తనయుడు కట్ట పూర్ణ ఇంటి దగ్గర పరామర్శించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, పెరుమాళ్లపల్లి విజయరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు,పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పుప్పాల చంద్రమౌళి, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు కుక్కల రాము,మాజీ మండల అధ్యక్షులు బాడిశ అర్జునరావు,బీజేపీ జిల్లా నాయకులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రాయల చంద్రశేఖర్ పోరాట పటిమ మరువలేనిది

- మాస్ లైన్ నేత సంస్మరణ సభలో రాష్ట్ర మంత్రి పొంగులేటి




**ఖమ్మం కెరటం న్యూస్:** సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాయల చంద్రశేఖర్ నిరంతరం పేదల బాగు కోసం తపించి చేసిన పోరాటాలు మరువలేనివని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగిన రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభకు హాజరై.. ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, నాయకులు గుమ్మడి నరసయ్య, గోకినేపల్లి వెంకటేశ్వర్లు, పద్మ అన్వేష్, గుర్రం అచ్చయ్య, వి.మనోహర్ రాజు, ఆవుల వెంకటేశ్వర్లు, ముద్ద బిక్షం, జి.రామయ్య సీవై.పుల్లయ్య, ఆవుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా...



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్:** ఇటీవల చత్తీస్ గఢ్లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఈగ రాజిరెడ్డి, మహమ్మద్ షబ్బీర్ కుటుంబాలకు ఖమ్మం గ్రానైట్ ఫ్యాక్టరీ, ఖమ్మం గ్రానైట్ లారీల ఓనర్స్ అసోసియేషన్లు అండగా నిలిచాయి. ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులో ఇరువురి భార్యలకు రూ.7లక్షల8వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆ డబ్బులను పిల్లల పేర్లపై 3లక్షల64వేల చొప్పున ఫిక్సిడ్ డిపాజిట్ చేపించారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్లరీ ఓనర్స్ ప్రెసిడెంట్ సురేందర్, వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్, సెక్రటరీ నాగరాజు, కోశాధికారి అంబటి వెంకటేశ్వరరావు, గ్రానైట్ ఫ్యాక్టరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉప్పుల వెంకరమణ, సెక్రటరీలు దొడ్డ రాకేష్, రఘునందన్రెడ్డి, లారీ ఓనర్స్ బుచ్చిబాబు, మహిపాల్రెడ్డి, వెంకట్, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పొంగిన అభిమానం...

- పులకరించి నారీమణులు
- పొలానికి వచ్చి మంత్రి పొంగులేటి పలకరించడంతో ఆనందం వ్యక్తం చేసిన మహిళా కూలీలు



**కూసుమంచి, కెరటం న్యూస్:** "ఏం అక్కా ఎలా ఉన్నారు. ఓ.. చెల్లే.. పనులు ఎలా జరుగుతున్నాయి. ఏం రకం విత్తనాలు వేశారు.." అంటూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇలా మహిళా కూలీలను ఆత్మీయంగా పలకరించి.. ఆనందింపజేశారు. ఆదివా రం తురకగూడెం పర్యటన ముగించుకొని తిరిగి వస్తుండగా రోడ్డు వెంట ఓ పొలంలో నాటు వేస్తున్న కూలీలను చూసి .. తన వాహనాన్ని ఆపుజేయించారు. వారి వద్దకు వెళ్లి.. యోగ క్షేమాలు తెలుసుకున్నారు. మహిళా రైతు అర్వపల్లి పద్మ, ఇతర మహిళా కూలీలతో మాట్లాడి.. స్థానికంగా సాగు వివరాలను ఆరా తీశారు. పిల్లలు ఏం చదువుతున్నారు.. అంతా బాగే కదా.. అంటూ ఆప్యాయంగా మాట్లాడారు. దీంతో వారంతా కరచలనాలు చేసి.. శీనన్నా.. అంతా బాగున్నాం అన్న.. చాలా సంతోషం అన్నా అంటూ.. ఆనందంతో ఆ నారీమణులు పులకరించారు.

# మూడు క్రిమినల్ చట్టాల రద్దుకు... పిడికిలి బిగిద్దాం..

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం జూలై 1వ తేదీ నుండి అమలులో వచ్చే విధంగా మూడు నూతన క్రిమినల్ చట్టాలను తీసుకొని రావటం జరిగిందని ఇది మన ప్రజాస్వామ్యం స్ఫూర్తి నీ కాలరాయడమే కాకుండా పౌర హక్కులను , స్వేచ్ఛను హరించే ప్రమాదకర చట్టాలని , ఈ మూడు క్రిమినల్ చట్టాల రద్దుకు మనమంతా బిగించడ మే కాకుండా వీటి రద్దుకు సంఘటిత పోరాలకు సిద్ధం కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక టీటీడీసీ కాన్ఫరెన్స్ హాలులో మూడు నూతన క్రిమినల్ చట్టాలపై వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్. నజిమా అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో హై కోర్ట్ అడ్వకేట్ యం డి. సాదిక్ అలీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 90% శాతం పాత చట్టాలను యధాతథంగా కొనసాగిస్తూ పది శాతం చట్టాలను మార్చి మూడు నూతన క్రిమినల్ చట్టాలను ఈ కేంద్ర ప్రభుత్వం గతంలోనే ప్రవేశపెట్టి ఈ సంవత్సరం అమలులో తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ప్రకారం మాట్లాడటం ప్రశ్నించడం విమర్శించటం కూడా అతిపెద్ద నేరాలుగా పరిగణిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో 15 రోజుల పాటు రిమాండ్ విధించే ఆనవాయితీ ఈ చట్టాన్ని అనుసరించి , 60బి 90 రోజుల వరకు పొడిగించడం విశేషం అన్నారు. పార్లమెంట్ లో నేరస్తులే చట్టాలు చేసే పరిస్థితి ఉండగా న్యాయం జరుగుతుందని ఆశించటం అవివేకం అన్నారు. కోర్టులలో జరిగే కాలయాపన పరిస్థితులను మార్చే బదులు ఈ మూడు క్రిమినల్ చట్టాలను తీసుకొని రావటం వెనుక ప్రజాస్వామ్యం స్ఫూర్తి దెబ్బతీసే ఉద్దేశం కనిపిస్తుందన్నారు. నిరసన ప్రదర్శనలలో జరిగే చిన్న చిన్న యాదృచిక ఘటనలను మూక దాడులు కింద యావజ్జీవ





కారగారా శిక్ష విధించే వెసులు బాటును ఈ చట్టాలు కల్పిస్తున్నాయి అన్నారు. కోర్టుల కేసు లలో జరిగే కాలా తీతం పరిస్థితులను కేసులు త్వరితగతంగా పరిష్కారం చెందే విధంగా అసలు చేయాల్సిన పని కాగా చేయకూడని చేయకూడని పనులే మన ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. ఈ దేశంలో పెద్ద పెద్ద వారికి శిక్షలు లేకుండా చేసింది కే సామాజిక సేవలు అనే అంశాన్ని ఈ క్రిమినల్ చట్టాల్లో పొందుపరి చారని ఆరోపించారు. మనకు రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛకు ఈ క్రిమినల్ చట్టాలు దేశద్రోహం కింద అణచాలని కేంద్రం లోని పాలకులు చూస్తున్నారన్నారు. మనం వీటికి వ్యతిరేకంగా పిడికిలి బిగించడమే కాకుండా సంఘటిత పోరాటాలకు దిగాలని పిలుపునిచ్చారు.



చట్టాలు రద్దు చేసే వరకు విశ్రమించకూడదని తెలిపారు. రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య,సీనియర్ అడ్వకేట్ వంజాకుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ లౌకికప్ భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చి కుట్రలో భాగంగానే ఈ మూడు నూతన క్రిమినల్ చట్టాలను తీసుకుని రావడం జరిగిందని ఆరోపించారు. గత పాలకులు ఆశించిన విధంగా 400 సీట్లు వారికి వస్తే మన రాజ్యాంగాన్ని మార్చేవా రని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటీష్వర్ల హయాంలో ప్రజల మాన , ప్రాణాలు కాపాడేందుకే తీసుకొచ్చిన మూడు రకాల ఐపీసీ సెక్షన్ లను సంస్కృత భాషలో ప్రవేశపెట్టారని , దీని వెనుక వారి ఉద్దేశాలు స్పష్టమవుతున్నాయి అన్నారు. ఫిర్యాది దారుడు , నిందితుడు అనే తేడా లేకుండా ఇరువురికి ఈ చట్టం వల్ల ఉప యోగం లేకుండా పోతుంది అన్నారు. ఈ మూడు రెండు చట్టాలు అత్యంత ప్రమాదకరమైన వని, వీటి రద్దుకు మనమంతా సంఘటిత శక్తిని ప్రదర్శించి, ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ వారు రాజ ద్రోహం అంటే నేటి పాలకులు దేశద్రోహం అంటున్నారని,ఇందుకు అనుగుణంగా చట్టాలను రూపొందించుకుంటున్నారని దుయ్యబట్టారు. యువం ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ పిల్లల వైద్యులు కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ నూతన 3 క్రిమినల్ చట్టాలపై



జనహితం కోసం అవగాహన సదస్సు నిర్వహించటం అభినందనీ యం అన్నారు. సభ అధ్యక్షురాలు న్యాయవాది షేక్. నజీమా మాట్లాడుతూ గతంలో మనం అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి డిమాండ్లు సాధించుకునే వారమని ఈ చట్టాల వల్ల అలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే మనకు యావత్ జీవ కారగార శిక్ష విధించే అవకాశం ఉందని అన్నారు. కనుక ఇలాంటి చట్టాల రద్దుకు మనమంతా ఐక్యమత్యంతో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. తొలుత ఫక్రుద్దీన్ తన పాటలతో ఆహూతులను ఆకట్టుకున్నారు. ఈ సదస్సులో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్, వీర నారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, నాయకులు జాన్ బీ, నస్రీన్ , జ్యోతి , చందు , త్రివేణి , భవాని ,నాగలక్ష్మి , కల్పన ,ఉష ,శృతి, రమణి, ఝాన్సీ ,సంధ్య, సుశీల, లక్ష్మి , సుష్మ ,తారా దేవి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు వీరన్న నాయక్, దేవుల నాగేశ్వరావు , రవీందర్ నాయక్ , శ్రీనివాస్ నాయక్ , రమేష్ నాయక్, మహేష్, రాము, కృష్ణ, హరి ,సురేష్, లక్ష్మణ్, రవి, జగదీష్, బీసీ సంఘం నాయకులు మీగడ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ తల్లికి ఎంపీ వద్దిరాజు పూజలు

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** భారత రాష్ట్ర సమితి పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర హైదరాబాద్ పాతబస్తీలోని లాల్ దర్వాజ నల్లపోచమ్మ అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. లాల్ దర్వాజ మేకలబండలో కొలువైన శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ బోనాల జాతర సందర్భంగా ఆదివారం ఆయన అమ్మ వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రకు బోనాల జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షులు పొన్న వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి గోల్కొండ నవీన్,మున్నూరుకాపు ప్రముఖులు తూడి ప్రవీణ్,మీసాల చంద్రయ్యలు సాదర స్వాగతం పలికారు.ఎంపీ వద్దిరాజు అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు





చేశారు,వేద పండితులు ఆయన్ను ఆశీర్వదించి, పూలమాల,శాలువాతో సత్కరించి అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు వెంట గాయత్రి గ్రానైట్స్ కంపెనీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అభ్యుదయ వారధి యూటీఎఫ్ నేత పడిగ వెంకటేశ్వర్లు

- **సంస్మరణ సభలో నివాళ్లు**



**కారేపల్లి, కెరటం న్యూస్ :** కారేపల్లి మండల మాణిక్యారం మాజీ ఎంపీటీసీ సిపిఐ(ఎం) సీనియర్ నాయకురాలు పడిగ అనంతమ్మ కుమారుడు యుటిఎఫ్ నేత పడిగ వెంకటేశ్వర్లు అభ్యుదయ వాది అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు అన్నారు. ఆదివారం పడిగ వెంకటేశ్వర్లు సంస్మరణ కార్యక్ర మం మాణిక్యారం కోయగుంపులో నిర్వహిం చారు. వెంకటేశ్వర్లు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నేమ్ అని ఎవరితో కట్టుబడి నా కుటుంబం నుంచి వచ్చిన పడి వెంకటేశ్వర్లు గిరిజన విద్యార్థులను ప్రోత్సహించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి కే. నరేంద్ర నాయకులు కరపటి వీరస్వామి కరపటి సీతారా ములు, కల్తీ రామచంద్రు, కురసం పొట్టయ్య, కుర్సం సీతారాములు, వజ్జా లక్ష్మయ్య, కరకపల్లి రాజమల్లు, వడ్డూరి వీరబాబు, కుర్సం నాగేశ్వరరావు, పడిగ అనంతమ్మ మృతుని భార్య పడిగ మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

# రాయల చంద్రశేఖర్ పోరాట జీవితం ఆదర్శం

- సంస్మరణ సభలో వక్తలు







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** అట్టడుగు వర్గాల ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసి అనేక పోరాటాలు నాయకత్వం వహించిన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ పోరాట జీవితం చాలా ఆదర్శమని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు .ఆదివారంనాడు ఖమ్మం నగరంలో ఎస్ ఆర్ గార్డెన్లో నిర్వహించిన రాయల్ చంద్రశేఖర్ సంస్కరణ సభలో మాట్లాడుతూ చలాకీగా చురుకుగా భౌతిక స్థితిలో ఉన్న చంద్రశేఖర్ అకాల మరణం సమాజానికి తీరని లోటుని అన్నారు. సామాజిక శక్తులకు పురోగమి వాదులకు కమ్యూనిస్టులకు విప్లవాదులకు జీవితం చాలా అమూల్యమైనది విలువైనదని అలాంటి విలువైన జీవితాన్ని చివరివరకు ప్రజలకు అంకితం చేసినవాడు కామ్రేడ్ రాయల్ చంద్రశేఖర్ అని ఆయన కొనియాడరు దేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యక విలువలు ధ్వంసం అవుతున్న ఈ సమయంలో చంద్రశేఖర్ లాంటి పోరాట యోధులు అవసరమున ది ఈ సమయంలో చంద్రశేఖర్ మృతి చెందటం విచారకరమని ఆయన అన్నారు .ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఎన్ని కష్టానష్టాలు ఎదురైనా వాటిని ఎదుర్కొని నిలబడాలే తప్ప క్షణకావేశాలకు గురికావడం అంగీకరించరానిదని ఆయన గుర్తు చేశారు చంద్రశేఖర్ జీవితాంతం పేద రైతులు గిరిజనులు ఆదివాసీల కోసం అనేక రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించారని లక్షలాది ఎకరాలాపోడు భూముల పోరాటానికి నాయకత్వహించిన మహనీయుడని కొనియాడారు. రాయల్ చంద్రశేఖర్ మంచి మృగ్యసభవి విశాల హృదయం కలవాలని జీవితాంతం సిద్ధాంతానికి ఆచరణకు కట్టుబడి క్రమశిక్షణతో జీవితాన్నే లో నిలబడ్డారని. అతివాద మితవాద అవకాశావాదాలకు తావివ్వకుండా ప్రజా పంథ మార్గంలో దృఢం గా నిలబడిన మంచి కమ్యూనిస్టుని ఆయన అన్నారు. అయనది ఐదు దశాబ్దాల విప్లవ జీవితం ఎనో అటుపోట్ల మధ్య సిద్ధంత వైరుద్యాల మధ్య రాటు తేలిన మనిషే అతడు. ఎనో నిర్భంధాలను బెదిరింపులనూ, ఎన్ కౌటర్లనూ, జైళ్ళనూ దిక్కరించి ఉద్యమ జెండాను తమ భుజన మోసినడూ, చంద్రశేఖర్ ఉద్యమ బాట నల్లేరు మీద నడకలా సాగలేదు అనేక సాధక బాధకాల మధ్య సాగింది. ముఖ్యంగా ప్రజా ప్రతిఘటన పోరాటాలు నిర్వహిచాడు. అచరణియమైనది. అనుసరణియమైనది. పార్టీకి కట్టుబడి, నిబద్ధతగా పనిచేయడం అమోఘమైనది. రాజకీయంగా, సిదంతాపరంగా సరైన ప్రజాపంథా కోసం నిలబడ తిరు అచరణిఎమైనది. యాభై ఏళ్ళపాటు ఎన్నో అటుపోట్లనూ, దాడులనూ, విమర్శలనూ, వేధింపులనూ, ఎదుర్కొని, తట్టుకొని ధైర్యంగా నిలబడిన కామ్రేడ్..రాయల చంద్రశేఖర్ ఆశయాలను ప్రతి కార్యకర్త కొనసాగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు . వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు లు చంద్రశేఖర్ చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించి ప్రసంగిస్తూ ప్రజల తరపున పోరాడిన చంద్రశేఖర్ ధన్యడు ఆయన ఆశయ బాటను ఆయన మిత్రులుగా సహచరులుగా అందరూ ముందుకు తీసుకెళ్ళు ఎందుకు సహకరించాలని మంచి సమాజాన్ని ఆశించటం నిజమైన నివాళి అని వారన్నారు ప్రజల కోసం పనిచేస్తున్న ధర్నాజీ చంద్రశేఖర్కు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి సంతాపాన్ని ప్రకటించారు అనంతరం మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు కేజీ రామచందర్ కె రంగయ్య అరుణోదయ సంస్కృతి సమైక్య నాయకురాలు విమల న్యూడెమోక్రసీ ఏపీ రాష్ట్ర నాయకులు పోలారి, ధర్మాల సురేష్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చంద్రన్న గుమ్మడి నరసయ్య చంద్ర ఆరుణ ప్రభాకర్ వి కృష్ణ సిఎల్సి రాష్ట్ర బాధ్యులు లక్ష్మణ్ శ్రీమన్నారాయణ గోకినపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగిస్తూ నివాళు లర్పించారు. ఈ సభకు జాతీయ కార్యవర్గ సభ్యురాలు కే రమ అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎల్ పద్మ అన్వేష్ గుర్రం ఆచ్చయ్య వి మనోహర్ రాజు ఆవుల వెంకటేశ్వర్లు ముద్ద బిక్షం కల్పన నాయని రాజు జి రామయ్య సివై పుల్లయ్య ఆవుల అశోక్ బందెల వెంకయ్య శివలింగం తదితరులు పాల్గొన్నారు.

## శేషు కుమార్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ప్రదానం చేసిన మంత్రి పొంగులేటి

- ఆయనతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న శీనన్న



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** సూరపనేని శేషు కుమార్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రదానం చేశారు. ఆదివారం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరై.. శేషు కుమార్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గతంలో తాను ఎంపీగా పోటీ చేసినప్పుడు, ఆ తర్వాత కూడా ప్రైవేటు పాఠశాలల సంఘం తరఫున ఎంతో సహకరించారని తెలిపారు. ఆయన ద్వితీయ వర్ధంతి సందర్భంగా కుమారుడు యోగిరామ్, సతీమణి నిర్మల 257 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేస్తుండడాన్ని అభినందించారు. మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల సంఘం బాధ్యులు గుర్రం కాంతారావు, మహమ్మద్ జాఫర్ మతిన్, సాధుల మధుసూదన్, ప్రైవేట్ కళాశాల సంఘం నుంచి వీరారెడ్డి, ప్రైవేట్ అన్ని కళాశాలల సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు బీసీ సంఘం ఆహ్వానం



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రను జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదివారం ఉదయం కలిశారు.వచ్చే నెల 7వతేదీన పంజాబ్ అమృత్ సర్ లోని గురునానక్ దేవ్ యూనివర్సిటీలో జరిగే సంఘం జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరు కావలసిం దిగా ఎంపీ రవిచంద్రను గౌడ్ ఆహ్వానించారు. అలాగే,బీసీల న్యాయమైన హక్కుల సాధనకు ఆగస్టు 9వతేదీన ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద సంఘం ఆధ్వర్యంలో జరిగే సదస్సు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా శ్రీనివాస్ గౌడ్ ఎంపీ వద్దిరాజును ఆహ్వానించారు,ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

# ఘనంగా గంగమ్మ బోనాల పండగ



**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్ :** ఖమ్మం 3 టౌన్ ప్రాంతంలో యాదవులు తొట్టి వెంకన్న, కన్నయ్య, యాదవ బంధువులు అందరు కలిసి సంప్రదాయంగా ప్రతి సంవత్సరం గంగమ్మ బోనాల పండగ నిర్వహించటం జారుతుంది దానిలో భాగంగా ఈ సంవత్సరం కూడా ఏర్పాటు చేసిన బోనాల పండగలో పాల్గొని గంగమ్మ గంపకు కొబ్బరికాయలు కొట్టి జాతరను ప్రారంభించిన కూరాకుల నాగభూషణం, పగడాల నాగరాజు, వీర్ల వరప్రసాద్ అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వున్న యాదవ కుటుంబాలు అందరు వంశ పారపర్యంగా చేస్తున్న ఈ బోనాల పండగ అందరి కుటుంబాలలో అష్ట ఐశ్వర్యలు తులతూగాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని పాడిపంటలు పుష్కలంగా పండాలని అందరు బాగుండాలి అని ఆగంగమ్మను మొక్కుతు చేసుకునే పండగ అని ఎలాంటి తెలంగాణ సాంప్రదాయ పండగలను మన భావితరాలకు అందించాలని కొనియాడారు ,బోనాల పండగ ఈకార్యక్రమం లో యాదవ సంఘ నాయకులు ముడుముంతల గంగరాజు, కోడి లింగయ్య, శరబందీ, బారి మలుసురు, సారిక రాము, అంగిరేకుల సత్యనారాయణ, స్థానిక పార్టీ డివిజన్ అధ్యక్షుడు యర్రా అప్పారావు, సీనియర్ నాయకులు పత్తిపాక రమేష్ సందర్భంగా యాదవ బంధుమిత్రులు స్థానికులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ ఉపాధ్యాయురాలు బూరెల పార్వతి లక్ష్మీ కోటేశ్వరి



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి సోమేశ్వర శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ రాలిగా ఎంపికైన మధిర పట్టణంలో గల నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్ కి చెందిన బూరెల పార్వతి లక్ష్మి కోటేశ్వరి ని ఘనంగా సత్కరించి మెమొంటోఅందజేశారు.

## గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించాలి: కెవిపిఎస్



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్:** గురుకులాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి(కెవిపియస్) రాష్ట్ర కమిటీ సభ్యుడు పాపిట్ల సత్యనారాయణ అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని సంక్షేమ గురుకుల హాస్టల్లో విద్యార్థుల సమస్యలపై కెవిపియస్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పెద్దతండా బైపాస్ వద్ద గల కస్తూరిబా ఆశ్రమ పాఠశాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యాసంవత్సరం మొదలై రెండు నెలలు అవుతున్నా కస్తూరి బా పాఠశాలలో ఇప్పటి వరకు విద్యార్థులకు దుస్తులు,కాస్మోటిక్ చార్జీలు అందలే దన్నారు. గురుకుల పాఠశాలల సర్వే అనంతరం సమస్యల పరిష్కరంకై త్వరలోనే కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల సహాయ కార్యదర్శి వెల్తురు పుల్లారావు, మండల కమిటీ సభ్యులు నూకల బాలరాజు, నాగేశ్వరరావు ఏపూరి వరకుమార్, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి గీతా మందిరంలో బాల వికాస్ తరగతులు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణంలో భగవా న్ శ్రీ సత్య సాయిబాబా దివ్య అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ సత్య సాయిసేవ సమితి మధిర ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి గీతా మందిరం నందు ప్రతి ఆదివారం ఉదయం 10:30 నుండి 11:30 వరకు బాలవికాస్ తరగతులు బాల బాలికలు నిర్వహిస్తున్నట్లు బాలవికాస్ గురువులు వెంకట మురళీకృష్ణ తెలిపారు. ఈ బాలవికాస్ తరగతులకు వచ్చేవారు 9347272295, 8096123426 పేరు నమోదు చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మాటూరు వెంకట మురళీకృష్ణ శ్రీ సత్య సాయి సేవ సమితి మధిర బాలవికాస్ కోఆర్డినేటర్ శ్రీమతి వై. పద్మావతి, శ్రీశ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం అర్చకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

- **అమరవీరుల స్థూపానికి వినతి పత్రం**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** అసెంబ్లీ సమావేశంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని అమరవీ రుల స్థూపానికి వినతి పత్రం ఇచ్చితెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు మరియు ఖమ్మం మంత్రులు పొంగులేటి తుమ్మల కు తెలంగాణ ఉద్యమకారులు విన్నవించారు . ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పొందుపరచిన విధంగా ప్రకటించి న ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారంటీల మీద స్పష్టమైన ప్రకటన చేశారు కానీ ఉద్యమకారు లకు మీరు ఇచ్చిన హామీలు ముఖ్యంగా 250 చదరపు గజాలు మరియు ఇంటి నిర్మాణం కోరకు 10,00,000/- రూపాయలు హామీలు



వచ్చే డిసెంబర్ 9 శ్రీమతి సోనియా గాంధి పుట్టిన రోజు నాటికి పూర్తిస్థాయి అమలలో తెస్తారని ఆశాభవం వ్యక్తం చేశారు. అదేవి దంగా ఉద్యమకారులకు ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఉద్య మకారులు కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పా టులో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల కష్ట ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకున్న దాఖలాలు లేవు . ప్రభుత్వ పెద్దలే పరోక్షంగా అనేక అవమానలకు గురిచేసింది. కానీ అసెంబ్లీ ఎన్నికలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫె స్టోచూసి మాకు మా జీవితాల మీద ఆశలు చిగురించాయి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వంలో అయినా ఉద్యమకారులకు గుర్తింపు వస్తుందనే నమ్మకం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు , ఉద్యమకారులు బొమ్మెర రాంమూర్తి, పగడాల నరేందర్, లింగబోయిన సతీష్, బచ్చల పద్మచారి, పెళ్లూరి విజయ్ కుమార్, బోడా వీరన్న, భూక్యా రాంబాబు నాయక్, భూక్యా శ్రీనివాస్ నాయక్, ఎస్డి బురాన్, ఎస్.కె అబ్బాస్ అలి, ఎండీ. ఆసీఫ్ అలి, అవుల నాగేశ్వరరావు, చెరుకు పల్లి నాగేశ్వరరావు, పొనుకోల కోటేశ్ యాదవ్, ఎండీ. వసిం ఖాన్, బాలిన భాస్కర్ రెడ్డి, వీరబాబు, మహిళా ఉద్యమ కారుణిల జిల్లా అధ్యక్షురాలు రెడ్డిబోయిన వరలక్ష్మి, అనంత లక్ష్మీ,నల్ల స్వరూప రాణి, యలమూరి ధన లక్ష్మి, ఝూనా విక్టోరియా, పద్మావతి తదితరు లు పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:** అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల నిర్మిస్తామని సిపిఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు అన్నారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు, ప్రముఖ లాయరు, అమరజీవి అలవాల శ్రీనివాసరావు 11వ వర్ధంతి వేడుకలను సిపిఎం పందిళ్ళపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అలవాల శ్రీనివాసరావు స్థూపానికి మడిపల్లి గోపాలరావు సిపిఎం సీనియర్ నాయకులు వత్సవాయి జానకి రాములు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలవాల శ్రీనివాసరా వుని ఆనాడు కొంతమంది అతి కిరాతకంగా హత్య చేశారన్నారు. అయినా గ్రామంలో సిపిఎం ఎదుగుదలను ఆపలేకపోయారన్నారు. అలవాల శ్రీనివాస్ రావు వర్ధంతి వేడుకలను క్రమం తప్పకుండా సిపిఎం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి లింగం కోటేశ్వరరావు, నాయకు లు కొల్లి నారాయణ, లింగం ప్రభాకర్, మంగు ప్రసాద్, రామయ్య పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థులకు లూసిదా చేతి వ్రాతపై శిక్షణ



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** జడ్పీహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థులకు ఆదివారం లూసిదా చేతి వ్రాతపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర మండల విద్యాశాఖ అధికారి వై. ప్రభాకరరావు హాజరైనారు. విద్యార్థులు శ్రద్ధతో క్రమశిక్షణతో చేతి వ్రాత నేర్చుకుంటే పరీక్షలలో ఉత్తమమైన ఫలితాలు పొందవచ్చని చెప్పారు. అంతేకాక విద్యార్థుల అందమైన రాతతో పరీక్షల్లో మంచి మార్కులు సాధించవచ్చునని ఆయన తెలిపారు. శంఖుచక్ర చేతి వ్రాత నేర్పే సంస్థ ద్వారా ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. రైటింగ్ ట్రైనర్స్ బి. రవికుమార్,పి. ప్రశాంత్, హేమంత్ విద్యార్థులకు ఇంగ్లీష్, తెలుగు, హిందీ వ్రాతలో మెలుకువలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తోట నరసింహారావు, ఉపాధ్యాయులు బూసా కోటేశ్వర రావు, టి. జ్యోతిర్మయి,పైడిపల్లి కిషోర్,ఆఫీస్ సబార్డినేట్ సీత పాల్గొన్నారు. కార్యక్రమానికి ఆర్థిక సహకారాన్ని అందించిన ఇఫ్రాయిమ్‌కి ప్రధానోపా ధ్యాయుడు, ఉపాధ్యాయులు,అభినందనలు తెలియజేశారు.

## యాప్సెట్ కౌన్సిలింగ్ పోర్టల్‌లో ఎస్బిఐటికి ఎటానమస్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఇటీవల ఎస్బిఐటీ కళాశాలకు యూజీసీ న్యూఢిల్లీ వారు 10 సంవ త్సరాల పాటు ఎటానమస్ హోదా ను కేటాయించిన నేపథ్యంలో ఈ ఎటానమస్ హోదాను జేఎన్టీయూ హైదరాబాద్ వారు కూడా అప్రూవల్ చేయగా, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ వారు అప్సెట్ ( ఎంసెట్) కౌన్సిలింగ్ పోర్టల్లో ఎస్బిఐటి కళాశాలను ఎటాన మస్‌గా గుర్తించడం జరిగినదని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. దీనికి ఆయన జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ బుర్రా వెంకటేశం, స్టేట్ కౌన్సిల్ అధికారులకు, ఎంసెట్ కన్వీనర్ శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎటానమస్ కళాశా లలో విద్యను అభ్యసించాలను కునే విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుం డా స్థానికంగానే నాణ్య మైన విద్యను అభ్యసించే అవకాశం కలిగిందన్నారు. విద్యార్థు లు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని ఎంసెట్ కౌన్సిలింగ్‌లో ఎస్బిఐటీ కళాశాలను తమ తొలి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని సూచించారు.

## విద్యుత్తు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** విద్యుత్ శాఖలో కార్మికులు గత అనేక సంవత్సరాలుగా పలు రకాల సమస్యలు ఎదుర్కొం టున్నారని ఇవి పరిష్కారం లేక తీవ్ర ఆందోళనలకు గురి అవుతున్నారని, అనేక సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వీటిని వెంటనే ప్రభుత్వం, యాజమా న్యం కలగ చేసుకుని పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతా మని నగరంలో జరిగిన ఓ ప్రైవేట్ హాల్లో ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశం లో పాల్గొన్న కంపెనీ కార్యదర్శి ఎం. ప్రసాద్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామినేని నాగేశ్వరరావు, పుష్ప రాణి, ఎస్.పి.ఎం అధ్యక్షులు ఎం. రాజశేఖర్ , కార్యదర్శి దావూద్ , ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు , రూరల్ కార్యదర్శి ఎస్. సీతయ్య పాల్గొన్నారు.